Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143



WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్: 9440815774



Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 112 | W ednesday 02.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 112 | బుధవారం 02. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4


### పేదలను ఆదుకోవడమే...

# ప్రభుత్వ లక్ష్యం

**ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం**

**పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ**

**ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం చంద్రబాబు**



బాపట్ల జిల్లా , **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగతా 2 లో

### రోగులను మానవతా దృష్టితో...

## చూడాలి : మంత్రి

అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు...
డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి
సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారన్న సత్యకుమార్
రోగులను చిరునవ్వుతో పలకరించాలన్న వైద్య మంత్రి




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** చిన్న జబ్బు వచ్చి ఆసుపత్రికి వెళ్లినా డాక్టర్లు రకరకాల టెస్టులు రాస్తూ టెన్షన్ పెట్టేస్తుంటారు. ఇదే అంశంపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని అన్నారు. వసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు రాస్తున్నారని విమర్శించారు. సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా అలాగే ఉన్నారని... ఎక్కువ టెస్టులు రాస్తేనే మిగతా 2 లో

### నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి...

## ఆరుకు తగ్గాయి..

**2026 నాటికి పూర్తిగా అంతం చేస్తాం : అమిత్ షా**



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి మిగతా 2 లో

### వక్ఫ్ బోర్డు బిల్లుకు...

## మద్దతు తెలపాలి

చంద్రబాబు, నితీశ్ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలని ఆయన అన్నారు. దేవాలయాలు, రైతులు, పేద ప్రజల భూములను వక్ఫ్ బోర్డు నోటీసు పంపించి కబ్జా చేసిందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుకు భూములు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్రం తెచ్చిన బిల్లు ద్వారా ఆపవచ్చుని మిగతా 2 లో

### పేద ప్రజల కల...

## నెరవేరబోతోంది

పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...
నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల
ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి మిగతా 2 లో

### రాజకీయాలు నాకు ఫుల్‌టైం...

## జాబ్ కాదు : సీఎం



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాజకీయాలు తనకు ఫుల్ టైం జాబ్ కాదు అని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తానొక సాధువును మాత్రమే అన్నారు. భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు. పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యక్తిగత అంశాలను ఆయన వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాద్యత అని, తమ పార్టీ తనకు ఆ బాధ్యత అప్పగించినట్లు చెప్పారు. ప్రధాని సామర్థ్యం ఉన్న వ్యక్తి అని మద్దతు వస్తున్న నేపథ్యంలో ఆ ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదన్నారు. వ్యక్తిగతంగా తాను ఒక సాధువున్నారు. రాజకీయాల్లో ఎన్నాళ్లు ఉంటారన్న ప్రశ్నకు మిగతా 2 లో

### మాటిచ్చి మోసం చేయడం...

## సీఎంకు అలవాటు

సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే... అడుగు గడప దాటడం లేదు: హరీశ్ రావు
'ఎక్స్' వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీసిన బీఆర్ఎస్ నేత
సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయన్న హరీశ్ రావు
డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్పితే రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదని ఫైర్



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** సీఎం రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎం మిగతా 2 లో

### ఈ-కేవైసీ పూర్తయ్యాక...

## కొత్త రేషన్ కార్డులు

ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం
నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు మిగతా 2 లో

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శు క్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

## రాజకీయాలు నాకు ఫుల్‌టైం...

బదులిస్తూ.. దీనికి కూడా టైం ఫ్రేమ్ ఏమీ లేదన్నారు. రాజకీయం, మతం అంశాలను వివరిస్తూ.. మతాన్ని ఓ ప్రదేశానికి పరిమితి చేశారని, రాజకీయాలను కొంత మంది చేతుల్లోకి వదిలేశారని, ఇక్కడే సమస్య ఉత్పన్నం అవుతోందని సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తే, దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతాయని, అందరి మంచి కోసం రాజకీయం చేస్తే, దాని వల్ల సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయన్నారు. ఒకవేళ స్వప్రయోజనాల కోసం మతాన్ని వాడుకుంటే, అప్పుడు అది కొత్త సవాళ్లను సృష్టిస్తుందని, ఒకవేళ ఎవరైనా ఉన్నత ఆశయాలకు అంకితం అయితే, అప్పుడు ప్రగతి ద్వారాలు తెరుచుకుంటాయన్నారు. భారతీయ సంప్రదాయంలో మతానికి, స్వప్రయోజనానికి సంబంధం లేదన్నారు. భారతీయ తత్వ బోధనలో మతాన్ని స్వప్రయోజనాలతో లింక్ చేయలేదన్నారు. భారతీయ మతతత్వం రెండు అంశాలను బోధిస్తుందన్నారు. ప్రాపంచిక జీవనంలో ప్రగతితో పాటు ఆధ్యాత్మిక విముక్తి కల్పిస్తుందన్నారు. రెండు విధానాల్లోనూ సేవాభావం ఉందన్నారు. కానీ రాజకీయాలతో మాత్రం కేవలం సేవా శక్తిని చాటవచ్చు అని యోగి తెలిపారు. మతపరమైన వ్యక్తిగా ఉంటారా లేక రాజకీయవేత్తగా భావిస్తారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. తాను ఒక పౌరుడిగా పనిచేస్తున్నానని, తనకు తాను ప్రత్యేకమైన వ్యక్తిగా భావించకోవడం లేదన్నారు. ఒక పౌరుడిగా తనకు రాజ్యాంగ బాధ్యతలు ముందుంటాయన్నారు. తనకు దేశమే ముఖ్యమన్నారు. దేశం సురక్షితంగా ఉంటే, అప్పుడు మతం సేఫ్‌గా ఉంటుందని, మతం భద్రంగా ఉంటే, అది సంక్షేమానికి దారి తీస్తుందని సీఎం యోగి వెల్లడించారు. వందేళ్ల వారసత్వానికి ప్రతీకగా నిలవాలనుకుంటున్నారా అని అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ.. పేరు కోసం పనిచేయడం లేదని, తాను చేసే పనులు గుర్తుండిపోవాలన్నారు. పేర్లతో ఐడెంటిటీ కాదు, పనితో ఐడెంటిటీ ఉండాలని ఆదిత్యనాథ్ తెలిపారు.

## పేదలను ఆదుకోవడమే...

మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు... గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు. "పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజి, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం" అని వివరించారు.

## రోగులను మానవతా దృష్టితో...

వైద్యులు బాగా చేశారనే అపోహలో ఉంటున్నారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య మంత్రి చెప్పారు. రోగులను వైద్యులు చిరునవ్వుతో పలకరించాలని అన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణస్వీకారం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## మాటిచ్చి మోసం చేయడం...

హరీశ్ రావు పోస్టు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ అదే ముచ్చట చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి..? దసరాకిస్తమన్నరు, ఇవ్వలేదు. సంక్రాంతికి ఇస్తమన్నరు, ఇవ్వలేదు... ఉగాదికి ఇస్తామని ఊరించారు. రైతుల్ని ఉసూరుమనిపించారు. కొత్త సంవత్సరం రైతులకు చేదు అనుభవాన్ని మిగుల్చింది ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ గారు నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు. డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బీఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడిక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## అంతరిక్షం నుంచి ఇండియా అద్భుతంగా కనిపించింది : సునీతా విలియమ్స్



న్యూఢిల్లీ : దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఇటీవలే భూమి మీద సురక్షితంగా అడుగుపెట్టారు. తాజాగా నాసా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో అంతరిక్షంలో అనుభవాలను వీరు పంచుకున్నారు. అంతరిక్షం నుంచి భారత్ ఎలా కనిపించిందనే ప్రశ్నకు సమాధానంగా చాలా అద్భుతంగా కనిపించిందని సునీత చెప్పారు. తాము హిమాలయాల మీద నుంచి వెళ్లిన ప్రతిసారి... మంచు పర్వతాల అందాలను విల్మోర్ కెమెరాలో బంధించారని సునీత తెలిపారు. హిమాలయాలు అత్యద్భుతం అని చెప్పారు. గుజరాత్, ముంబై వంటి ప్రాంతాల మీద నుంచి వెళుతున్నప్పుడు తీరం వెంబడి ఉండే మత్స్యకారుల పడవలు తమకు సిగ్నల్ మాదిరి పని చేసేవని అన్నారు. భారత్ కు వచ్చే అంశం గురించి సునీత మాట్లాడుతూ... తన తండ్రి పుట్టిన దేశానికి త్వరలోనే వెళ్లాలనుకుంటున్నానని చెప్పారు. ఇండియాలో ఉన్న బంధువులు, ప్రజలతో ముచ్చటించాలని... వారితో తన అనుభవాలను పంచుకోవాలని ఉందని అన్నారు. భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో విజయాలు సాధిస్తున్న దేశాల సరసన నిలుస్తున్న దేశమని కితాబునిచ్చారు. తనలో భారత్ మూలాలు ఉండటం తనకు ఎంతో గర్వంగా ఉందని చెప్పారు.

# జూన్ వరకు భగభగలే...

హైదరాబాద్ : ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2-3 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు.ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం




ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం.హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఎఓఆ హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది.వేసవిలో ఎయిర్ ఫ్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది.ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

## నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి...

తాము కృషి చేస్తున్నామని అన్నారు. 'నేడు భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంభిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ పీటీఐ నివేదించింది.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు...

అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

**ముఖ్యమంత్రికి రాజాసింగ్ లేఖ**

శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. 2010 నుంచి తన ఆధ్వర్యంలో శోభాయాత్ర జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పదిహేనేళ్లలో ఏ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని గుర్తు చేశారు. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది రామభక్తులు భక్తితో పాల్గొంటుంటారని, క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. ఈ శోభా యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.

## పేద ప్రజల కల...

పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## ఈ-కేవైసీ పూర్తయ్యాక...

ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు. ఇందులో కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం**

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

**ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ బియ్యం ఎగుమతులు**

ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: శ్రీకాళహస్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు క్యూలైన్లో వచ్చే భక్తులకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నేటి నుంచి క్యూలైన్లో వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ సతీష్ మాలిక్, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్ , దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నాయకులచే పెంషనులు పంపిణీ!!



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్01: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండ లంలోని 23 పంచాయతీలలో ఏప్రిల్ 1వ తారీఖున వేకువజామున 5 గంటల నుండి ఎన్టీఆర్ భరోసావృద్ధాప్య వితంతు, వికలాంగుల పెన్షన్లను సచివాలయ సిబ్బందితో కలసి పంచాయతీ లలో తెలుగుదేశం నేతలు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలో ఒకటవ తారీఖున 96.51% లబ్ధి దారులకు పంపిణీ చేసినట్లు నేతలు తెలిపారు.

## వీధి వ్యాపారుల కడుపు కొట్టద్దండి.



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 01: పలమనేర్ పట్టణంలో కడు నిరుపేద లైన వీధి వ్యాపారుల కడుపు కొట్టొద్దం డని జాతీయ మానవ హక్కులు, అవి నీతి నిర్మూలన సంస్థ జిల్లాఅధ్యక్షులు డి.వి. మునిరత్నం, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సోమరాజు అధికారులను డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం ప్రస్తుతం రైతు బజారు గా రూపాంతం చెందిన ప్రాంతంలో వ్యాపారం జరగక ఆకలి కేకలతో ఉన్న వీధి వ్యాపారులతో మాట్లాడి విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ ఎన్నో సంవత్సరాల నుండి పట్టణంలో అనేకమంది నిరుపేదలు వీధి వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే వారని అలాంటి వారిని అధికారులు తమ వ్యక్తిగత గుర్తింపు కోసం వారపు సంత ఆవరణలో వ్యాపారం చేసుకోమనడం బాధాకరమన్నారు. ఒక్కొక్క వ్యాపారి కూరగాయలను 5000 నుండి పదివేల రూపాయలు కు సరుకు కొనుగోలు చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు 100 రూపాయలు వ్యాపారం చేయలేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటినే నమ్ముకుని బతుకుతున్న వీధి వ్యాపారుల కుటుంబాల్లో చిన్నపిల్లలు, చదువుకునే వారు, పెళ్లీడు వచ్చినవారి భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్న తరుణంలో అధికారులు వారిని చిన్న భిన్నం చేయడం వలన పిల్లల జీవితం నాశనం అవుతుందనే ఆలోచన అధికారులకు ఎందుకు రాలేదని నిలదీశారు. పెద్ద పెద్ద వ్యాపారస్తులు రోడ్లు, డ్రైనేజీలు సైతం ఆక్రమించుకొని వ్యాపారం చేసి లక్షలాది రూపాయలు సంపాదిస్తుంటే , మండుటెండలో, వర్షం లో తడిసి కుటుంబాల పోషణ కోసం పస్తులుండి వీది వ్యాపారం చేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే కొంతమంది అక్కడక్కడ వీధి పైనే వ్యాపారం చేసుకుంటున్నారని, మిగిలిన వారిని కూడా యధాతథంగా కొనసాగించాలని కోరారు.

## బెట్టింగ్ కు దూరంగా ఉండాలి

**- ఎన్.ఎస్.యూ.ఐ -ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ**




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 01: అన్నమయ్య జిల్లా పీలేరు బెట్టింగ్ ఒక విష వలయం అని బెట్టింగ్ కు విద్యార్థులు, యువత, ప్రజలు దూరంగా ఉండాలి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో పీలేరు లో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా అమృత్ తేజ మాట్లాడుతూ యువత సరదా కోసం కూడా బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు అని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్ ల నిర్వా హకులు మొదట లాభాలు చూపించిసర్వం దోచేస్తారని తెలిపారు.బెట్టింగ్ అనేది సరదాగా మొదలై పోను పోను వ్యసనంగా మారుతుందని ఎద్దేవాచేశారు.బెట్టింగ్ వేసిన వారితోపాటు వారి కుటుంబాలను సైతం ఆర్థికంగా బలహీన పరుస్తుందని తెలిపారు. అదేవిధంగా బాధ్యతగల యువ కులుగా ప్రజలకు బెట్టింగ్ నష్టాలపై అవగా హన కల్పించి చైతన్య పరచాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ. ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సి. సాయి సంపత్ కుమార్,అఖిల్, దినేష్, లోకేష్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో అలుపెరుగని బాటసారి

**విద్యార్థులకు అండగా డాక్టర్ కోటేశ్వర బాబు - జర్నలిజంతో పాటు పరోపకారం- ముగిసిన శీతలపానియాల పంపిణీ**





శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 01: శ్రీకాళహస్తి సామాజిక సేవలో అలుపెరుగని బాటసారి, అహర్నిశలు కష్టించే శ్రమజీవి. ఆత్మీయతకు, అభిమానికి, ఆదరణకు నిదర్శనం. జర్నలిజం వృత్తి నిర్వహిస్తూనే పరోపకారిగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవ చేయాలనే తపనతో తన తల్లికి వచ్చే రైల్వే పెన్షన్ తో ఎదుటివారికి కొంత ఖర్చు చేస్తూ ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ముందుకెళు తున్నారు. ఈ నేపథ్యంలో వేసవి ఎండలతో తల్లడిల్లుతున్న విద్యార్థులకు సాయం చేయాలనే సంకల్పంతో ఓఆర్ ఎస్, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. సుమారు రెండు వేల మందికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గం నలుమూలలా బుల్లెట్ వేగంతో చుట్టేశారు. లక్ష్యానికి మించి మంగళవారం నాటికి 2,426 మందికి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలంలోని యల్లంపల్లి ఎస్టీ కాలనీ, పాపనపల్లి, బీవీపురం యానాది కాలనీ, బీవీపురం, బీవీపురం అంగన్ వాడీ, మేలచ్చూరు ఎస్టీ కాలనీ, కలవగుంట, వెలంపాడు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యాపిల్, ఓఆర్ ఎస్, బిస్కెట్లను పంపిణీ చేశారు. తొలి రోజు పట్టణంలోని లోబావి ఎస్టీ కాలనీలో ప్రారంభమైన ఈ కార్యక్రమం రూరల్ మండలంలోని వెలంపాడు గ్రామంలో జరిగిన పంపిణీతో ముగిసింది. ఇలా విద్యార్థుల చదువుతోపాటు వారి సంక్షేమం గురించి ఆలోచిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇటీవలనే పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన ఆయన రెండు నియోజకవర్గాలను చుట్టేశారు. తర్వాత వేసవి తాపం నుంచి విద్యార్థులకు రక్షణ కోసం ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందించారు. గత మూడేళ్లుగా అనవాయితీగా కొనసాగుతున్న ఈ విద్యా సామగ్రి పంపిణీ ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభానికి నిర్వహించడానికి సిద్ధమవుతున్నారు. సేవాభావంతో ముందుకెళు తున్న ఆయన నిస్వార్థ సమాజ సేవలను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

### జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు .....


## మాంగాటి తిరుమల ను సన్మానించిన జనసేన నాయకులు




ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: ఏపీయూడబ్ల్యూజే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల ను గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ జనసేన నాయకులు ఘనంగా సన్మా నించి సత్కరించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రతి స్పందించి వారి సమస్యకు పత్రిక రూపంలో అధికారులకు తెలియజేసి వాటి పరిష్కారా నికి కృషి చేస్తున్న మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి కృతజ్ఞతలు చేశారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నియోజక వర్గ యూత్ ప్రెసిడెంట్ మహేష్ ,ఎస్ ఆర్ పురం మండల ఉపాధ్యక్షుడు చందు, జన సేన నాయకులు సురేష్ నాయుడు దేవా పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం పై మాజీ మంత్రి ఆర్. కె రోజా చేసిన వ్యాఖ్యలను ఖండించిన .....

## టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: ఏప్రిల్ ఫస్ట్ మంగళ వారం, వెదురు కుప్పం మండలం.మాజీ మంత్రి ఆర్. కె రోజా కూటమి ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలు" దెయ్యాలు - వేదాలు వల్లించినట్లుగా" ఉన్నాయని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి ఒకప్రకటనలో ఆమె మాటలను ఖండించారు. సోమవారం రోజా మాట్లాడుతూ చంద్ర బాబు ముఖ్యమంత్రి గా కూటమి ప్రభుత్వం పరిపాలనలో "రాష్ట్ర ప్రజలకే కాదు ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి" కూడా ప్రశాంత లేదని చెప్పడం రావణుని సోదరి శూర్పణ మాటల్లా ఉన్నాయని ఆరోపించారు. మా చంద్రన్న ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం పరిపాలనలో సంక్షేమం - అభివృద్ధి తో రాష్ట్రం శుభిష్టంగా మూడు పువ్వులు - ఆరు కాయలుగా విరాజిల్లుతున్నది అని అన్నారు.అలాగే గడచిన వైసీపీ ప్రభుత్వ అసమర్థ - అరాచక పాలక మండలి విధానాలకు ఇప్పటి మా కూటమి ప్రభుత్వ పాలక మండలి స్వస్తి చెప్పిందన్నారు.పవిత్ర పుణ్యక్షేత్రం అయిన తిరుమల ప్రస్తుత కూటమి ప్రభుత్వ టిటిడి పాలక మండలి పారదర్శకంగా స్వామి దర్శనం సామాన్య భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లు చాలా పవిత్రంగా ప్రశాంతమైన వాతావరణం లో భక్తులకు ఏర్పాట్లు చాలా చిత్తశుద్ధి గా ఉన్నాయని అని చెప్పారు. గత మీ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో గాలి - మట్టి - నింగి - నీరు - నిప్పు అలా పంచభూతాలను నిలువ దోపిడి చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసి అస్తవ్యస్తం చేశారు కాబట్టే ప్రజలు 2024 జరిగిన ఎన్నికల్లో 151 సీట్లనుండి 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని రోజాకు గుర్తు చేశారు. గత మీ వైసిపి ప్రభుత్వం లో పర్యాటక శాఖ మంత్రిగా పర్యావరణాన్ని కూడా దోచుకున్నారు కావున నగరి నియోజక వర్గ ప్రజలు గడచిన ఎన్నికల్లో మిమ్మల్ని చిత్తుగా ఓడించడం మరచి పోయారా! అని గుర్తు చేశారు . ఇప్పటికైనా మా చంద్ర బాబు ముఖ్యమంత్రి 20 - 40 విజన్ తో రాష్ట్రాన్ని - ప్రజలను ముందుకు తీసుకెళు తున్న మా కూటమి ప్రభుత్వం పరిపాలనలో భాగస్వామ్యులు ఐతే రాష్ట్ర ప్రజలు కనీసం మిమ్మల్ని క్షమిస్తారని హితవు పలికారు.

## పండగ పూట వృద్ధ దంపతులపై కొడుకు, కోడలు పైశాచికం



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: చౌడేపల్లి సమాజంలో కొడుకు పుడితే చాలనుకుంటారు.ఇంటి పేరు నిలబెడ తాడని గొప్పలు చెప్పుకుంటారు. పెం పకం నుంచి పెళ్లిళ్లు,స్తి పంపకాల వర కు సుపుత్రు డికే సముచిత స్థానం కల్పిస్తారు. కానీ ఇందులో చాలా మంది కుమారులు జీవిత చరమాం కంలో తల్లిదండ్రు లను గాలికి వదిలే స్తున్నారు. ఆస్తి పాస్తులను తనపే రున రాసుకుని అనాథశ్రమాలలో వదిలేస్తున్నారు. ఇది చాలదన్నట్లు ఇంటిపని.. వంట పనిచేయలేదంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. మరి కొందరు తమకు చెడు చేస్తున్నారన్న ఉద్దేశంతో ఆకారణంగానే ద్వేషం పెంచుకుంటున్నారు. అల్లారుముద్దు గా పెంచిన అమ్మా నాన్నలపైనే పిడు గుద్దులు కురిపిస్తున్నారు. ఇలాంటి ఘటనే చౌడేపల్లె మండలంలో చోటు చేసుకుంది.మండలంలోని ఏ.కొత్తకోట పంచాయతీ, అంకుతోటపల్లెకు చెంది న చిన్నపరెడ్డి (90), రాజమ్మ(85)కు ముగ్గురు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు. కుమార్తెలకు వివాహం చేసి మెట్టినింటికి పంపించారు. కుమారు డు మనోహర్ పెళ్లి చేసు కొని స్వగ్రామమైన అంకుతోటపల్లెలోనే నివాసం ఉన్నారు. తల్లిదండ్రులపై 1.60 సెంట్లను కుమారుడు తన పేరిట మార్చుకున్నాడు.కొంత కాలం తర్వాత కొడుకు మనోహర్, కోడలు సరస్వతీ ఆనారోగ్యం పాలయ్యారు. తల్లిదండ్రులే తనకు చెడు చేశార ని, అందుకే ఇలా అయ్యిందని కొడుకు మనోహర్ భావిం చాడు. అప్పటి నుంచి అమ్మా నాన్నలపై దాడి చేయ డం ప్రారంభించాడు. కొడుతూ.. తిడు తూ నిత్యంనరకం చూపించేవాడు. కోడలి సూటిపోటి మాటలకు అత్తా మామలు నలిగి పోయేవారు. దీన్ని భరించలేక గత జనవరి 2న స్థానిక పోలీసు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. రెండు వారాల క్రితం పలమనేరు ఆర్డీవోను సంప్రదించారు. కొడుకు లాక్కున్న భూమిని ఇప్పించాలని ప్రాధేయపడ్డారు. బతిమాలినా?నాయనా మాకు తిండీ తిప్పలు పెట్టాల్సిన పనిలేదు. ఎలాగోలా బతికేస్తాం. మమ్మ ల్ని కొట్టకుండా చూడండి నాయనా' అంటూ వృద్ధ దం పతులు పోలీసుల కాళ్లావేళ్లా పడ్డారు. కొడుకు, కోడలు నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ఈ మేరకు పోలీసులు గతంలో చిన్నవ రెడ్డి కొడుకు, కోడలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేశారు.పండగ పూట కాలూచేయి విరిచేశాడు!ఉగాది పండుగ అయిన ఆదివారం మళ్లీ చిన్నపరెడ్డిపై కుమారుడు దాడికి పాల్పడ్డాడు. విక్షణా రహితంగా తన తండ్రిని చితకబాదాడు. ఆపై కాలు, విరిచేశాడు. స్థానికులు ముందుగా పుంగనూరు ఆస్పత్రికి, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం మదనపల్లెకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడం తో అక్కడి వైద్యులు తిరుపతి రూయాకు తీసుకెళ్లాలని సూచించారు.

## అన్ని విధాలా గ్రామాల అభివృద్ధి

**ఉపాధి హామీతో మెండైన అవకాశాలు**

**నియోజకవర్గంలో 63 లక్షలతో 187 పశువుల తొట్టెల నిర్మాణానికి భూమి పూజ చేపట్టిన ఎమ్మెల్యే అమర్**



పలమనేరు చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్01: గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని కీలపల్లి పంచాయతీ జే.ఆర్. కొత్తపల్లిలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువులకు నీటి తొట్టెల నిర్మాణ భూమీ పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో 62 లక్షల రూపాయలతో 187 నీటి తొట్టెలను నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలు చేసుకునేందుకు అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని గ్రామాలలో రోడ్లు, మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రవికుమార్, అసిస్టెంట్ పిడి ఎస్ రవికుమార్, ఎంపీడీవో సురేష్ కుమార్, తహసిల్దార్ మాధవరాజు, ఏపీవో శ్రీనివాసులు, ఏపీఎం హరినాథ్ లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, నాగరాజు రెడ్డి, ఆల్ల కుప్పం రాజన్న, మునస్వామి రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులు ఉన్నారు.

### మెప్మా సంఘ సభ్యులను.....

## అభినందించిన ఎమ్మెల్యే



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: పలమనేరు మెప్మా సంఘ సభ్యులను పలమనేర్ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి గారు మంగళవారం అభినందించారు. ఎస్ హెచ్ జి ఉత్పత్తులను ఆన్లైన్ ప్లాట్ ఫాం ద్వారా మార్చ్ 8 న లక్ష పదమూడు వేల పై చిలుకు కొనుగోలు చేసిన సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ను సాధించారు. దీంతో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ వారందరిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వి రమణారెడ్డి, మెప్మా సిఎంఎం బాబా, సీవో లు, ఆర్పీలు టీడీపీ నాయకులు ఖాజాపీర్, నాగరాజు, మదన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య ఫించన్ పంపిణీ లో ఎమ్మెల్యే



బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటవ తేదీనే ఫించన్ పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం సత్యవేడు నియోజకవర్గం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కంపాలెం గ్రామంలో వృద్దులకు ఎమ్మెల్యే ఫించన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం వృద్ధలతో పాటు వితంతువులు, ప్రత్యేక అవసరాల వారు, తలసేమియా, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఇలా అన్నీ వర్గాల బాధితులకు చంద్రన్న ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫించన్ పెంచి పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఫించన్ పంపిణీ చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకుచేసే మేలును వివరించాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### కార్యక్రమంలో టిడిపి నాయకులు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: కుప్పం పట్టణం కొత్తపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆదేశాను సారంగా కుప్పం మునిషిపాలిటీ, కొత్త పేట 15,14 వ వార్డ్ కు సంబంధించిన వికలాంగుల, వయో వృద్ధుల పెన్షన్ ను ప్రతి ఇంటికి తీసుకొని వెళ్లి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త పేట ఇంచార్జి అప్పు, 15 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వి. జయలక్ష్మి,టి ఎన్ ఎస్ ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ మునెప్ప,చంద్ర,మనో,మగి,సుజి, గౌస్,సచివాలయం సిబ్బంది జయరాం రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, దేవా, మేడం మాధవి పాల్గొనడం జరిగింది.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: కుప్పం మున్సిపాలిటీలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన వయోవృద్ధులు, విభిన్న ప్రతిభా వంతులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగగ్రస్తులకు మనోధైర్యాన్ని వారి ఆర్థిక అవసరాల కొరకు అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పంపిణీలో భాగంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, గౌరవ ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మల్లిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు ఆదేశాల మేరకు కుప్పం కొత్తపేట 13వ వార్డు బూత్ కన్వీనియర్ ఎన్.కె మణి, నాయకులు ఆర్ముగం, సురేష్, కుప్పం పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఏప్రిల్ 1వ తారీకు మంగళవారం ఉదయానే కుప్పం పట్టణం కొత్తపేట 13, 14, 15, వార్డుల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.

## టిడిపి సభ్యత్వకార్డులు పంపిణీ



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ వి ప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, పిఎస్ ముని రత్నం,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు,సూచనల మేరకు మంగళ వారం రోజు కుప్పం మున్సిపాలిటీ 16 వార్డులలోని బూత్ ఇంచార్జ్ శ్యాంసుందర్ సహకారంతో టిడిపి సభ్యత్వం కార్డు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో కుప్పం నియోజకవర్గ విస్తరణ విభాగసభ్యులు,వెంకటరమణ బాబు, కన్నన్,రాజారామ్,కదిరప్ప,ఎక్స్ ఎంపిటిసి, క్రిష్ణన్,ప్రమోద్,హరి,సునీల్, కొత్తపేట యువకులు టిడిపి కుటుంబసభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు టిడిపి నాయకులు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: కుప్పం మునిసిపాలిటీ 20 వ వార్డ్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్, మునిరత్నం, మున్సి పాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు, మాజి ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్ సోముశేఖర్,పార్టీ అధ్యాక్షులు శ్రీధర్,అప్పు, సుబ్బు,హేమేష్,లోకేష్, సోము, వరదరాజులు,సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో రచయిత ఆచార్య తుమ్మల రామకృష్ణ మృతి పట్ల సంతాప సభ

గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ విశ్వ విద్యాలయ మాజీ ఉపకులపతి రచయిత ఆచార్య తుమ్మల రామకృష్ణ మృతికి ద్రవిడ యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర సంతాప సభ జరిగింది. సమావేశానికి వచ్చిన రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ డీన్ ఎకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల ఆయన సేవలను కొనియాడారు. ఈ సంతాప కార్య క్రమంలో సభలో ఆచార్యులు పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విజయనగరం జిల్లాలో పుంజుకుంటోన్న టీడీపీ, జనసేన



విజయనగరం : ఉమ్మడి విజయనగరం జిల్లాలో టీడీపీ మరింత పుంజుకుంటోందా? అంటే అవుననే తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలలోపు వైసీపీ పూర్తిగా ఖాళీ కాబోతుందా? అంటే కూడా అవుననే సమాధానం వినిపిస్తోంది.కురుపాం నుంచి ఎస్ కోట నియోజకవర్గం వరకూ ఎక్కడ చూసినా రాజకీయ వలసలు షరా మామూలుగా మారిపోయాయి. మరీ ముఖ్యంగా 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డానికి కష్టించి పని చేసిన హార్డ్ కోర్ ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ కూడా ఇప్పుడు సైకిల్ బెల్లు కొట్టడానికి రెడీ అంటే రెడీ అంటున్నారటఒక్కో ఏరియాలో ఫలానా కావాలన్న షరతులు పెట్టకుండానే ఫ్యాన్ వదిలి సైకిలెక్కుతున్నారట. దీనంతటికీ కారణమేంటని చూస్తే.. అందరి నుంచి దాదాపు ఒకటే మాట వినిపిస్తోందట. ఇన్నాళ్ల పాటు రెక్కలు ముక్కలు చేసుకుని పార్టీని అధికారంలోకి తెస్తే.. తమకు మిగిలింది ఏదీ లేదని వీరంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ఆ మాటకొస్తే ఫ్యాను రెక్కలు ముక్కలయ్యాయి.. మీ కంటికి కనిపించడం లేదా అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారట. ఇన్నాళ్ల పాటు జగన్ని నమ్ముకున్నందుకు తాము నట్టేట మునిగామనీ అంటున్నారట. ఆ పార్టీలాగే తమ జీవితాలు కూడా అలాగే ఛిన్నాభిన్నమై పోయిందనీ వీరంతా గుర్రుగా ఉన్నారట. దీంతో టీడీపీ, జనసేనకు జై కొడుతున్నారటమరీ ముఖ్యంగా పార్వతీపురం, బొబ్బిలి మున్సిపాల్టీల్లో అయితే అవిశ్వాసానికి సైతం సిద్ధమయ్యారంటే ఫ్యాను పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చని అంటున్నారు. బొబ్బిలి మున్సిపాల్టీలో ఇప్పటికే ఒక తిరుగుబాటు మొదలైందట. అవిశ్వాస తీర్మానం పెట్టడమే ఆలస్యమట.స్వయంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఫోన్ చేసి బుజ్జగించినా కుదరదని తెగేసి చెబుతున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. గతంలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో చేరాలంటే ఆయా ప్రాంతాల్లో పట్టున్న నాయకులతో రాయబారం నడిపించాలి. అదే ఇప్పుడు ఇందుకు రివర్స్ లో ఉందట వ్యవహారం. ఎవరూ ఏమీ అడక్కుండానే.. మేమే వచ్చేస్తున్నాం.. వద్దనకండి ప్లీజ్ అంటూ సైకిల్ బెల్ వారంతట వారే మోగిస్తున్నారట. చోటా మోటా నాయక గణం తమంత తాముగా వెళ్లి.. కూటమి పార్టీల కండువాలు కప్పేసుకుంటున్నారట.ఇక నెల్లిమర్ల నియోజకవర్గంలో అయితే వైసీపీని ఎప్పుడు ఖాళీ చేద్దామా? అన్నట్టుందట ఇక్కడి జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి జోరు. వారానికి కనీసం రెండు మూడు గ్రామాల వైసీపీ కార్యకర్తలను తమ గ్లాసు పార్టీలో చేర్పించందే నిద్రపోవడం లేదట ఎమ్మెల్యే మాధవి. భవిష్యత్తులో తమకు పదవులు వచ్చినా రాకపోయినా.. వైసీపీ అనేది ఉండకూడదు. ఎటు నుంచి ఎటు చూసినా జనసేన మాత్రమే కనిపించాలన్నంత కసితో పని చేస్తున్నారట ఈ మహిళా ఎమ్మెల్యే.జిల్లా కేంద్రంలో పరిస్థితి కాస్త భిన్నంగా ఉందంటున్నారు. కోరి వస్తామన్నా చేద్దాం- చూద్దాం అంటూ దాట వేస్తున్నారట ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు. వైసీపీలో అవినీతి మరక అంటని వారిని మాత్రమే తీసుకుంటున్నారట. ఇప్పటికే వైసీపీకి చెందిన కార్పొరేటర్లు వస్తామనీ.. కార్పొరేషన్ను టీడీపీ పరం చేస్తామని బంపరాఫర్లు ప్రకటిస్తున్నా.. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వద్దంటే వద్దంటున్నారట. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎవరికి అధికారం ఇస్తే.. వారే పరిపాలించాలని హితబోధ చేస్తున్నారట. అందులోనూ ఎవరిని పడితే వారిని పార్టీలోకి తీసుకుంటే నష్టం తమకేనని.. వారిస్తున్నారట. దీంతో తండ్రి మాట జవదాటలేక మున్సిపల్ ఎన్నికలు వచ్చే వరకూ వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారటు ఎమ్మెల్యే.ఇక ఎస్ కోట, చీపురుపల్లి, సాలూరు, గజపతినగరం, కురుపాం నియోజకవర్గాలలో చేరికల పరంపర ఒక రేంజిలో కొనసాగుతోందట. రోజుకో నియోజకవర్గంలో భారీ స్థాయిలో చేరికలు కనిపిస్తున్నాయట. గ్రామాలకు గ్రామాలు సైకిల్ కి సై అంటున్నాయట. దీంతో వైసీపీ లీడర్లు బయటకు రావడానికే తటపటాయించాల్సి వస్తోందట. పార్టీ ఖాళీ అవుతుంటే ఇటు చూస్తూ ఊరుకోలేక, అటు అధినేతకు చెప్పుకోలేక అవస్థలు పడుతున్నారట. ఏది ఏమైనా.. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు వచ్చే నాటికి ఈ ప్రాంతాల్లో వైసీపీ దాదాపు ఖాళీ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయట.

# ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్

గుంటూరు : ఉన్నది కూటమి ప్రభుత్వమే. కానీ హవా మొత్తం వైసీపీదే అక్కడ. ఎందుకలా జరుగుతోంది? కారణాలు ఏమై ఉంటాయి? అటు నుంచి ఇటు ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. కానీ ప్రత్యర్థి పార్టీని కట్టడి చేయడంలో ఎందుకంత ఫెయిల్యూర్.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి కాలానికి దగ్గర పడుతోంది. అనేక ప్రాంతాల్లో వీరు పట్టు సాధిస్తోన్న పరిస్థితులు కూడా ఉన్నాయ్. పల్నాడు జిల్లాలో దాదాపు అన్ని సెగ్మెంట్లలోనూ కూటమి పార్టీ లీడర్లు ఇటు పొలిటికల్ గా అటు ప్రభుత్వ పరంగా పట్టు సాధిస్తున్న పరిస్థితులు. అయితే ఈ జిల్లాలోని ముఖ్యమైన నరసరావు పేట, మాచర్ల ప్రాంతాల్లో మాత్రం అలాంటి సీన్ కనిపించడం లేదని అంటున్నారు.పల్నాడు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో.. టీడీపీ లీడర్లు తమదైన స్టైల్లో పార్టీ కేడర్ ని పటిష్టం చేసుకునే యత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను సైతం ఇటు వైపునకు ఆకర్షితులను చేయడంలో విజయం సాధిస్తున్నారు. అయితే నరసరావుపేటలో మాత్రం కూటమికి అనుకూల వాతావరణం ఏమంత గొప్పగా కనిపించడం లేదంటున్నారు. గత ఎన్నికల టైంలో టీడీపీ ఇక్కడ గెలిచినా.. ప్రస్తుత పరిస్థితులు మాత్రం వైసీపీకే అనుకూలంగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వైసీపీకంటే కూటమి పార్టీలే పటిష్టంగా ఉంటే.. ఒక్క నరసరావు పేటలోనే ఇలా ఎందుకు జరుగుతోంది? అన్న చర్చ నడుస్తోందిక్కడ. కూటమి పార్టీల అంతర్గత వర్గాల్లోనూ ఈ చర్చ జోరుగానే సాగుతోందట.నరసరావుపేట విషయంలో టీడీపీ అధిష్టానం ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలను పిలిపించి మాట్లాడిందట. అంతే కాదు పార్టీ పటిష్టత వ్యవహారంలో గట్టి చర్యలు చేపట్టాలనే కోరారట. అయితే నానాటికీ కూటమి పార్టీల్లో ఐక్యత తగ్గుముఖం పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో పార్టీలో తమ భవితవ్యం ఏంటో అర్థం కావడం లేదని వాపోతున్నారట స్థానిక తెలుగు తమ్ముళ్లు. ఇందుకు కారణం ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అరవింద్ బాబు తీరేనంటున్నారు. ఈయన ఇతర నేతలను కలుపుకుపోవడంలో పూర్తిగా వెనకడుగు వేస్తున్నారనీ వాపోతున్నారు కార్యకర్తలు. తానేంటో, తన వర్గం నేతలేంటో.. అన్నట్టుగా ఈయన ధోరణి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక టీడీపీ లీడర్లు.పైకేమో మనమంతా ఒక్కటేనంటారట. అదే లోలోన మాత్రం.. సామాజిక వర్గాల వారీగా భారీ ఎత్తున విబేధాలు నడుస్తున్నాయట. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం సాగుతోందని చెబుతున్నారు. దీంతో ఏదైనా కార్యక్రమం జరిగితే.. కూటమినేతలు కలసికట్టుగా హాజరైన దాఖాలేలేవు. దీన్నిబట్టీ ఇక్కడ వీరి మధ్య ఎంత ఐక్యత ఉందో ఊహించుకోవచ్చంటున్నారు కార్యకర్తలు.నరసరావుపేట ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పడానికి ఇటీవలి ఎంపీపీ ఎన్నికలే.. ఒక ఉదాహరణగా చెబుతున్నారు విశ్లేషకులు. పార్టీ సంగతి అటుంచి తన వర్గాన్ని కాపాడుకోవడంలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయవంతం అవుతున్నారీనీ అంటున్నారు. వైసీపీ నిర్వహించిన ఫీజు పోరులో గోపిరెడ్డి స్థానిక విద్యార్థులను మొబిలైజ్ చేయడంలో గొప్పగానే సక్సెస్ సాధించారన్న మాట వినిపిస్తోంది.క్యాంపు రాజకీయాలే కావచ్చు, మరేదైనా కార్యక్రమాలు కావచ్చు.. నిజయోజవర్గంలోని ఇతర వైసీపీ నేతలను ఆకర్షించడంలో కూటమి లీడర్లు సక్సెస్ అవుతున్నారు. కానీ, నరసరావుపేట-ఎంపీపీ ఎలెక్షన్ల వ్యవహారం చూస్తే అక్కడెలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే ఎంత చొరవ చూపినా ఆయనకు సహకరించడానికి ఇక్కడ కూటమి లీడర్లు.. సిద్ధంగా లేనట్టు సమాచారం. పార్టీ ఒకటే కానీ, వర్గాలు మాత్రం రెండు మూడుగా ఉన్నట్టు తెలుస్తోంది. దానికి తోడు కూటమిలో వివిధ పక్షాలు ఒకే వేదికపై రావడానికి ఇష్టత చూపక పోవడంతో.. వైసీపీ తన హవా కంటిన్యూ చేస్తోందట.ఇక మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ఫలితాల వరకూ పటిష్టంగానే కనిపించారు. కానీ, రిజల్ట్స్ తర్వాత ఆయన పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని సమాచారం. ఇందుకుగల కారణాలేంటని ఎవరికి వారు విశ్లేషించుకుంటున్నారట.రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఇతర ప్రాంతాల్లో కూటమి పటిష్టత ఎలాగున్నా మాచర్లలో మాత్రం తీవ్ర నిరాశాజనకంగా ఉన్నట్టు తెలుస్తోంది. సొంత పార్టీ కార్యకర్తలే తీవ్ర నిరాశా నిస్పృహలు కనబరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ తీసుకురావడంలో.. మార్చర్ల నియోజకవర్గం మంచిగానే సక్సెస్ సాధించింది. కానీ, స్థానిక రాజకీయ స్థితిగతుల్లో పట్టు సాధించడంలో మాత్రం ఇంకా వెనకంజలోనే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎలా కంట్రోల్ చేస్తారు? ప్రత్యర్థి వర్గానికి చెందిన నేతలను ఎలా కట్టడి చేస్తారు? అన్నదిక్కడ ప్రశ్నార్థకంగానే ఉందట. అసలే కూటమి అంటే ఏక పార్టీ కాక పోవడం. టీడీపీలోనూ రకరకాల వర్గాలుగా తయారు కావడంతో.. సమస్య జటిలంగానే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ఏదండీ ఆ పల్నాటి పౌరుషం? అంటూ కూటమి పార్టీల కార్యకర్తలు.. తమ పై స్థాయి నాయకులను నిలదీస్తున్నారట. వైసీపీకంత సీన్ ఇవ్వకుండా ముందుకెళ్లాలంటే వీరిలో వీరికి మొదట ఐకమత్యం అలవడాలనీ కామెంట్ చేస్తున్నారట. అలా జరిగితేనే ఇక్కడ కూటమి భవిష్యత్ బలపడుతుందని అంచనా వేస్తున్నారు. మరి చూడాలి.. ఈ ప్రాంత కూటమి నేతల్లో ఎలాంటి మార్పు వస్తుందో.. చూడాలంటున్నారు కూటమి పార్టీల కార్యకర్తలు.

## రాధకు అచ్చిరాని... రాజకీయాలు

విజయవాడ : వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు పిలుపు వినిపించలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. తల్లీ కొడుకులకు కేవలం చెరొక సారి మాత్రమే ఎమ్మెల్యే అవకాశం లభించింది. దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు.ఇప్పుడు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీగా పదవి వచ్చేది కూడా కష్టంగా మారింది. కాపు సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న వంగవీటి కుటుంబాన్ని అన్ని పార్టీలూ పక్కన పెడుతున్నాయి. ప్రధానంగా టీడీపీ కూడా ఇప్పుడు పక్కన పెట్టడానికి ఎక్కువ మంది కాపులకు మొన్న అవకాశం కల్పించడమే. ఎమ్మెల్సీలుగా ఐదు పోస్టులు ఖాళీఅయినా, అదీ ఎమ్మెల్యే కోటాలో అయినా ఖచ్చితంగా ఇచ్చిన హామీ మేరకు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని అందరూ ఎక్స్‌పెక్ట్ చేశారు. కానీ జనసేన నుంచి కొణిదల నాగబాబు, బీజేపీ నుంచి సోము వీర్రాజులను ఆ పార్టీ నాయకత్వాలు ఎంపిక చేయడంతో వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేని పరిస్థితి టీడీపీ నాయకత్వానికి ఎదుయింది. మిగిలిన సామాజికవర్గాలకు ఇవ్వాల్సి వచ్చిందివంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. టీడీపీ ఓటమి పాలవ్వగా, ఆయనకు టిక్కెట్ కూడా దక్కలేదు. 2024 ఎన్నికల్లోనూ వివిధ కారణాలతో ఆయన పోటీకి దూరంగా ఉంచింది టీడీపీ అధినాయకత్వం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించింది. వంగవీటి రాధా రాష్ట్ర మంతటా పర్యటించారు. అనేక సభల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, మచిలీపట్నం,గుడివాడ ఇలా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని టీడీపీ అధినాయకత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకూ వంగవీటి రాధాకు పదవి రాకపోవడానికి అనేక కారణాలున్నాయి. వంగవీటి రాధా కంటే ఇప్పుడు కాపు సామాజికవర్గంలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్లుగా ఉన్నారు. ఆయన కాపులందరినీ ఏకతాటిపైకి తేగలిగిన నాయకుడు కావడంతో ఇక రాధాతో పనేంటి? అన్న ధోరణిలో టీడీపీ నాయకత్వం ఉన్నట్లు కనపడుతుంది. మరోవైపు జనసేన ఇచ్చే పదవులు కాపులకే అయినప్పుడు, తాము కూడా అదే సామాజికవర్గానికి ఇచ్చేదానికంటే మరొక క్యాస్ట్ కు ఇచ్చి ఆ ఓట్లను సొంతం చేసుకోవడానికి టీడీపీ నాయకత్వానికి మరొక దారి కనిపించడం లేదు. అందుకే వంగవీటి రాధా కంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ ముఖ్యం కావడం, మిత్రపక్షంగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ ఇస్తారని, ఇక తమ నేతకు ఇచ్చే అవకాశం ఉండకపోవచ్చన్న భావన వంగవీటి రంగా అభిమానుల నుంచి వ్యక్తమవుతుంది.

### వేసవితాపం తీరాలంటే ......

## బౌన్స్ సీతాఫనియాలు తాగండి.. ఎండి తిలక్




ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 01: వేసవికాలంలో వేసవి తాపం తీరాలంటే బౌన్స్ సీతా పానీయాలు తాగితే మంచిదని బౌన్స్ కూల్ డ్రింక్స్ మేనేజింగ్ డైరెక్టర్ తిలక్ అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలంలో మండల కార్యాలయానికి తాసిల్దార్ కార్యాలయానికి డ్వాక్రా కార్యా లయానికి విద్యాశాఖ కార్యాలయానికి సుమారు 2000 వేల బోన్స్ సీతాఫని యాలు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ తిలక్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండతీవ్రం గా ఉండడం వల్ల ఎండ వేడిమిని తట్టుకో వడం కాస్త కష్టంగా ఉన్నప్పుడు ఈ బౌన్స్ ఆపిల్ ఆరెంజ్ జీరా సోడా వంటివి తీసు కోవడంతో కొంత ఉపశమనం పొందవచ్చని తెలియజేశారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే బౌన్స్ సీతా పానీయాలు తాగా లని మేనేజింగ్ డైరెక్టర్ తిలక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళి మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్త బైపాస్... ఆరు లైన్లు రూట్‌లోనే

నెల్లూరు : ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో హైవేలు, ఫ్లై ఓవర్లు, బైపాస్‌లను పూర్తి చేసే పనిలో ఉంది. ఈ మేరకు అమరావతిని కనెక్ట్ చేసే కీలకమైనవిజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముందుగా అనుకున్న ప్రకారం జూన్ చివరి నాటికి రోడ్డు పనులు పూర్తి చేసి వాహనాల రాకపోకలకు అనుమతించనున్నారు. కాజా నుంచి వెంకటపాలెం, గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు బైపాస్ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల దగ్గర అండర్‌పాస్‌లు నిర్మిస్తారు. రాజధాని అమరావతిలో ప్రాంతంలో పనులు వేగంగా జరుగుతుండటంతో.. విజయవాడ బైపాస్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ బైపాస్‌తో రాజధాని ప్రాంతానికి హైవే అందుబాటులోకి వస్తుంది. నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించవచ్చు అంటున్నారు.విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉంది. కాజా-గొల్లపూడి ప్యాకేజీ 17.88 కి.మీ పొడవు ఉండగా.. ఇది రాజధాని అమరావతి ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. ఈ మేరకు ఇ-3, ఇ-8, ఇ-10, ఇ-13, ఇ-15 గ్రిడ్ రోడ్లు క్రాస్ అయ్యే దగ్గర ఔఊంఎ అండర్‌పాస్‌లను నిర్మించింది. వీటి వల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఇబ్బంది ఉండదు అంటున్నారు. కానీ ఇ-9, ఇ-11, ఇ-12, ఇ-14 గ్రిడ్ రోడ్ల దగ్గర మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే బైపాస్ నిర్మాణం పూర్తి చేశారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036